వార్తా ప్రకటన 28-12-18

మార్చ్ చివరి నాటికి తెలంగాణలోని అన్ని ఇండ్లకు మిషన్ భగీరథతో శుద్ధిచేసిన తాగునీటిని అందించాలన్నారు మిషన్ భగీరథ కార్యదర్శి స్మితా సభర్వాల్. జనవరి 10 నాటికి రాష్ట్రంలోని ప్రతీ ఆవాసానికి ప్రతీ రోజు భగీరథ నీళ్లు బల్క్ గా సరాఫరా కావాలన్నారు. ఇవాళ సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని జిల్లాల మిషన్ భగీరథ ఎస్.ఈ, ఈఈలతో స్మితా సభర్వాల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా మిషన్ భగీరథ తాగునీటి సరాఫరా పురోగతి, పనుల స్థితిని సమీక్షించారు. కలెక్టర్లు, ఇంజనీర్ల నుంచి ఫీడ్ బ్యాక్ తెలుసుకున్నారు. రాష్ట్రంలోని మొత్తం 23 వేల 968 ఆవాసాలకు గాను 23 వేల 947 ఆవాసాలకు బల్క్ గా నీళ్లు సరాఫరా అవుతున్నాయని అధికారులు వివరించారు.. మిగిలిన 21 ఆవాసాలకు కూడా త్వరలోనే శుద్ధిచేసిన నీటిని బల్క్ గా అందిస్తామన్నారు. జనవరి 10 నాటికి రాష్ట్రంలోని ప్రతీ ఆవాసానికి ప్రతీ రోజు బల్క్ గా తాగునీటిని సరాఫరా చేయాలని అధికారులను స్మితా సభర్వాల్ కోరారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథలో కీలకమైన ఇంట్రా విలేజ్ పనుల పురోగతిని అధికారులు స్మితా సభర్వాల్ కు వివరించారు. రాష్ట్రంలోని 23 వేల 968 ఆవాసాల్లో మొత్తం 55 లక్షల 62 వేల 269 ఇండ్లు ఉన్నాయని, వీటిలో 53 లక్షల 51 వేల 785 ఇండ్లకు నల్లాలను బిగించామని అధికారులు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 17 వేల 311 ఆవాసాల్లోని 37 లక్షల 93వేల 352 ఇండ్లకు ప్రతీ రోజు నల్లాతో భగీరథ నీటిని సరాఫరా చేస్తున్నామని అధికారులు తెలిపారు. కీలకమైన ఇంట్రా విలేజ్ పనులు 96 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన 6,657 ఆవాసాల్లోని ప్రతీ ఇంటికి మార్చ్ చివరి నాటికి నల్లాతో శుద్ధి చేసిన భగీరథ నీటిని సప్లై చేయాలని అధికారులకు స్మితా సభర్వాల్ సూచించారు. ఆ తర్వాత ఇంట్రా విలేజ్ పనుల్లో కీలకమైన OHSR పనుల పురోగితిని జిల్లాల వారీగా తెలుసుకున్నారు. భగీరథలో భాగంగా కడుతున్న 18,983 OHSR ల పురోగతిని సమీక్షించారు. 50 శాతం ట్యాంకుల నిర్మాణం పూర్తైందని అధికారులు వివరించారు. మిగిలిన వాటి నిర్మాణాలను మార్చ్ 1నాటికి పూర్తి చేసి మార్చ్ చివరి నాటికి ప్రతీ ఇంటికి నల్లాతో నీటిని సరాఫరా చేసేలా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని అధారులకు స్మితా సభర్వాల్ సూచించారు. వీటితో పాటు ఇప్పటికే ఉన్న 17,269 పాత OHSR లను భగీరథలో ఇంటిగ్రేడ్ చేసి సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. పాత OHSR లకు ఏమైనా స్వల్ప మరమ్మత్తులు, లీకుల నివారణ, కలరింగ్ అవసరమైతే చేయించాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టర్లు దగ్గరుండి మరీ ఈ పనులను పూర్తి చేయించాలన్నారు. వచ్చే వేసవికాలంలో తెలంగాణకు తాగునీటి కష్టాలు తప్పాలంటే ప్రతీ ఒక్క ఇంజనీర్, అధికారి ఈ మూడు నెలలు పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడాలన్నారు. వచ్చే మార్చ్ చివరి నాటికి మిషన్ భగీరథ నల్లా లేని ఇళ్లు ఉండకూడదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మిషన్ భగీరథ ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.